ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేది : 27.12.2024 సమయం : 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. ఢిల్లీలోని ఎయిమ్స్ లో చికిత్స పొందుతూ నిన్న రాత్రి మరణించిన మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ అంత్యక్రియలు రేపు జరుగుతాయి.
2. మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ మృతికి సంతాప సూచికంగా తెలంగాణ ప్రభుత్వం ఏడు రోజులపాటు సంతాప దినాలుగా ప్రకటించింది. ఈరోజు అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థలకు సెలవు ప్రకటించారు.
3. ఫార్ములా ఈ-ఆపరేషన్స్ కారు రేసు కేసులో తనపై నమోదైన కేసును కొట్టి వేయాలని కోరుతూ బీఆర్ ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు తారక రామారావు వేసిన పిటీషన్ పై ఈ రోజు హై కోర్టులో విచారణ జరుగుతుంది.
4. నల్లమల ప్రాంతాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామని దేవాదాయ, అటవీశాఖ మంత్రి కొండా సురేఖ చెప్పారు.

**MANMOHAN SING DEATH**

ఢిల్లీలోని ఎయిమ్స్ లో చికిత్స పొందుతూ నిన్న రాత్రి మరణించిన మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ మృతికి సంతాప సూచకంగా దేశ వ్యాప్తంగా 7 రోజుల పాటు సంతాప దినాలు నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. మన్మోహన్ అంత్యక్రియలను పూర్తి ప్రభుత్వ లాంఛనాలతో జరపాలని కేంద్రం ఆదేశించింది. కాగా... రేపు మన్మోహన్ సింగ్ అంత్యక్రియలు నిర్వహిస్తామని కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి కేసీ వేణుగోపా ల్ చెప్పారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా , బిజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా , పలువురు కేంద్ర మంత్రులు మన్మోహన్ సింగ్ పార్థివ దేహానికి నివాళులర్పించారు.

DESK

**TELANGANA-CONDOLENCE**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ మృతి పట్ల ఆయన కుంటుంబ సభ్యులకు ప్రగాడ సంతాపాన్ని తెలియజేశారు. ప్రముఖ ఆర్థికవేత్తల్లో మన్మోహన్ సింగ్ ఒకరని, ఆయన ఒక గొప్ప నేత , సంస్కరణ కర్త, అన్నింటికి మించి ఈ తరానికి చెందిన గొప్ప మానవతావాదిగా ముఖ్యమంత్రి తన సంతాప సందేశంలో పేర్కొన్నారు. ఆయన ఒక గొప్ప దార్శనికుడని , నిఖార్సైన నిజాయితీపరుడని రేవంత్ రెడ్డి అన్నారు. ఇదిలా ఉండగా , ఆయన మృతికి సంతాపంగా రాష్ట్ర ప్రభుత్వం ఈరోజు అన్ని ప్రభుత్వ కార్యాలయాలు , విద్యా సంస్థలకు సెలవు ప్రకటించడంతో పాటు వారం రోజులు సంతాప దినాలుగా పాటించాలని ఆదేశాలు జారీ చేసింది.

NSD

**CONDOLENCE**
మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి పట్ల రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఆర్థికమంత్రిగా, ప్రధానమంత్రిగా ఆయన చేసిన సేవలను ఈ దేశం ఎన్నటికీ మర్చిపోదని ప్రధాన మంత్రి పి.వి సారథ్యంలో ఆర్థిక మంత్రిగా దేశానికి ఒక కొత్త దిశ వైపు నడిపించిన గొప్ప ఆర్థిక వేత్త మన్మోహన్ సింగ్ అని శ్రీధర్ బాబు పేర్కొన్నారు. ఆర్థికవేత్తగా , ఆర్బీఐ గవర్నర్ గా , రాజ్యసభ సభ్యుడిగా , ఆర్థిక మంత్రిగా , దేశ ప్రధాన మంత్రిగా వారు అందించిన సేవలను స్మరించుకున్నారు. దేశం గొప్ప ఆర్థిక వేత్తను కోల్పోయిందన్నారు. వారి మరణం దేశానికి తీరని లోటు అని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ తన సంతాపంలో తెలిపారు. భారతదేశం మహోన్నత వ్యక్తిని కొల్పోయిందని , ఆయన మృతి దేశానికి తీరని లోటని పర్యాటక , సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తన సంతాప సందేశంలో పేర్కొన్నారు.

PTC SRD, PDPL, KRMNR, NGRKRNL

**KTR QUASH PITEETION**

ఫార్ములా ఈ-ఆపరేషన్స్ కారు రేసు కేసులో తనపై నమోదైన కేసును కోట్టి వేయాలని కోరుతూ బీఆర్ ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు తారక రామారావు వేసిన పిటీషన్ పై ఈ రోజు హై కోర్టులో విచారణ జరుగుతుంది. తొలుత ఈ పిటీషన్ విచారించిన జస్టిస్ శ్రవణ్ కుమార్ ధర్మాసనం ఈనెల 30వ తేదీ వరకు కేటీఆర్ ను అరెస్టు చేయవద్దని , దర్యాప్తు మాత్రం కొనసాగించవచ్చని ఆదేశించింది. కౌంటర్ దాఖలు చేయాలని ఏసీబీ , పురపాలక శాఖ కార్యదర్శి దానకిషోర్‌లకు నోటీసులు జారీ చేసింది. ఈ క్రమంలో ఇప్పటి వరకు జరిగిన దర్యాప్తుపై ఏసీబీ అధికారులు కౌంటర్ దాఖలు చేయనున్నారు. ఈ కేసులో ఫిర్యాదుదారుడైన పురపాలక శాఖ కార్యదర్శి దానకిషోర్ సైతం కౌంటర్ దాఖలు చేయనున్నారు. ఇప్పటికే దానకిషోర్ వాంగ్మూలాన్ని ఏసీబీ అధికారులు నమోదు చేశారు.

DESK

**REVANTH REDDY CWC MEETING**

జనాభా ప్రాతిపదికన పార్లమెంట్ నియోజకవర్గాల పునర్విభజన చేపడితే దక్షిణాది రాష్ట్రాలకు తీవ్ర నష్టమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. నిన్న కర్ణాటక లోని బెళగావిలో జరిగిన కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ కమిటీ సమావే శంలో ఆయన మాట్లాడుతూ.... పార్లమెంట్ నియోజకవర్గాల పునర్విభజన జరిగితే జనాభా ఎక్కువగా ఉన్న ఉత్తరాది రాష్ట్రాల్లో ఎక్కువ సీట్లు, దక్షిణాదిన తక్కువ సీట్లు పెరుగుతాయని అన్నారు.

DESK

**ALLU ARJUN NAMPALLY COURT**

హైదరాబాద్ సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనకు సంబంధించి సినీ నటుడు అల్లు అర్జున్ రెగ్యులర్ బెయిల్ పిటీషన్ పై ఈరోజు నాంపల్లి కోర్టులో విచారణ జరిగింది. కౌంటర్ దాఖలు చేసేందుక పబ్లిక్ ప్రాసిక్యూటర్ సమయం కోరటంతో న్యాయమూర్తి కేసు విచారణను 2025 జనవరి 10వ తేదికి వాయిదా వేసింది. కాగా, అల్లు అర్జున్ న్యాయవాదుల విజ్ఞప్తి మేరకు దృశ్య మాధ్యమం ద్వారా విచారణకు హాజరయ్యారు.

DESK

**KRISHNA WATER BOARD**

కృష్ణా జల వివాదాల ట్రిబ్యునల్ –2 అవార్డు అమల్లోకి వచ్చేవరకు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు కృష్ణా నదీ జలాలు పంపిణీ చేసే బాధ్యత కృష్ణా బోర్డుదేనని కేంద్ర జల్ శక్తి శాఖ స్పష్టం చేసింది. నీటి పంపకాల్లో అపెక్స్ కౌన్సిల్ జోక్యం చేసుకోబోదని బోర్డుకు తేల్చిచెప్పింది. ఈ నేపథ్యంలో ప్రస్తుత కాలానికి సంబంధించి రెండు రాష్ట్రాలకు నీటి పంపిణీపై జనవరి 21న నిర్వహించే 19వ సర్వసభ్య సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకోవాలని కృష్ణా బోర్డు నిర్ణయించింది.

DESK

**సిపిఐ**

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కమ్యూనిస్టు పార్టీలు కీలక పాత్ర పోషించిందని రాజన్న సిరిసిల్ల జిల్లా సిపిఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు అన్నారు. సిపిఐ శత జయంతోత్సవాల్లో భాగంగా జిల్లాలోని సిరిసిల్ల , వేములవాడ, ఇల్లంతకుంట మండలాల్లో పార్టీ జెండాలను ఎగురవేశారు. 1952లో కమ్యూనిస్టు పార్టీ నుంచి 50 మంది పార్లమెంట్ సభ్యులను పార్లమెంట్ కు పంపిన చరిత్ర సిపిఐకి వుందని ఆయన అన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో కమ్యూనిస్టుల పాత్ర కీలకమైనందని వేణు చెప్పారు.

పిటిసి, రాజన్న సిరిసిల్ల

**KONDA SUREKHA**

నల్లమల ప్రాంతాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామని దేవాదాయ , అటవీ శాఖా మంత్రి కొండా సురేఖ చెప్పారు. ఆమె నిన్న శ్రీశైలం వెళ్తూ మార్గమధ్యలోని మన్ననూర్ ఫారెస్ట్ అతిథి గృహం వద్ద విలేకరులతో మాట్లాడుతూ.... దోమలపెంట నుంచి అక్కమహాదేవి గుహలకు , సోమశిల, అమ్రగిరి వద్ద టూరిజం స్పాట్‌తో పాటు , ఆరు సఫారీ వెహికల్స్ సైతం ఏర్పాటు చేశామని చెప్పారు. ఎలివేటెడ్ కారిడార్ ఏర్పాటు కోసం ప్రతిపాదనలు పంపామని మంత్రి తెలిపారు. అడవులు అభివృద్ధి చెందితేనే వన్యప్రాణుల

మనుగడ సాధ్యం అవుతుందని , అడవులను రక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని కొండా సురేఖ అన్నారు. ఆక్రమణకు గురైన అటవీ భూములను తిరిగి ఆధీనంలోకి తీసుకొని ప్లాంటేషన్ చేపడుతామని మంత్రి చెప్పారు.

DESK

**MALASHIYA TELUGU SANGHAM**

తెలుగు భాషలో నాలుగేళ్ల డిప్లొమా కోర్సును నిర్వహించడానికి మలేషియా తెలుగు సంఘం .... తెలుగు అసోసియేషన్ ఆఫ్ మలేషియా హైదరాబాద్ లోని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంతో విద్యాత్మక ఒప్పందాన్ని కుదుర్చుకుంది. మలేషియాలోని రవాంగ్ పట్టణంలో నిన్న జరిగిన సమావేశంలోవిశ్వవిద్యాలయం ఉప కులపతి ఆచార్య వెలుదండ నిత్యానందరావు, విశ్వ విద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య కోట్ల హనుమంతరావు , మలేషియా తెలుగు సంఘం అధ్యక్షుడు డాక్టర్ వెంకట ప్రతాప్ , తదితరుల సమక్షంలో ఈ మేరకు ఒప్పందం జరిగింది.

DESK

**THAYGARAJA UTSAVALU**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీరాజరాజేశ్వరస్వామి ఆలయంలో జనవరి 18 నుంచి 22వ తేదీ వరకు శ్రీ త్యాగరాజస్వామి ఆరాధనోత్సవాలు వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఉత్సవాల్లో సుప్రసిద్ధ కళాకారులచే శాస్త్రీయ సంగీతం, జంత్రవాద్య, హరికథ, నృత్య, నాటక, ఉపన్యాస, సాంస్కృతిక కార్యక్రమా లను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

PTC RJSRCL

**APGVB MERGING**

ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ విలీన ప్రక్రియ కారణంగా రేపటి నుండి నాలుగు రోజులు పాటు గ్రామీణ బ్యాంక్ సేవలు నిలిచిపోనున్నట్లు స్థానిక బ్యాంకు మేనేజర్ విశ్వనాథం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్రంలోని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ శాఖలు తెలంగాణ

గ్రామీణ బ్యాంకులో  విలీనం చేయడం జరుగుతుందని, దీనిలో భాగంగా ఉండే పని వలన ఆన్ లైన్ బ్యాంకింగ్ సేవలు , ఆఫ్ లైన్ బ్యాంకింగ్ సేవలు అందుబాటులో ఉండవని , వినియోగదారులు సహకరించాలని పేర్కొన్నారు.

PTC, ASFBD

**NREGS SRCL**

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపా ధిహామీ పథకానికి సంబంధించి 2024- 2025 ఆర్థిక సంవత్స రంలో పనిదినాల లక్ష్యం పూర్తయిందని రాజన్న సిరిసిల్ల జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి శేషాద్రి తెలిపారు. జిల్లాలో 255 గ్రామాలలో , 98 వేల 112 జాబ్ కార్డులు ఉన్నాయని తెలిపారు. 667 కుటుంబాలు 100 రోజుల పనిని పూర్తి చేసుకున్నాయని ఆయన తెలిపారు. 2025-2026 ఆర్థిక సంవత్సరంలో మరింత ఎక్కువగా కూలీలకు పనిదినాలను కల్పించాలని లక్ష్యంగా నిర్ణయించుకున్నామని శేషాద్రి తెలిపారు.

PTC, RJ SRCL

**WEATHER**

బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర అల్పపీడనం 24 గంటల్లో బలహీనపడే అవకాశం ఉందని భారత వాతావరణ కేంద్రం తెలిపింది. అల్ప పీడన ప్రభావంతో తెలంగాణ , ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో మూడు రోజుల పాటు భారీ వర్షాలు కురుస్తాయని ఐఎండీ తెలిపింది. తెలంగాణపై పడిన అల్పపీడన ప్రభావం కారణంగా తెలంగాణలో ఈరోజు సాయంత్రం నుంచి రెండు రోజుల పాటు తేలిక పాటి జల్లులు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది.

DESK